'దళితబంధు' అమలులో జాప్యం చేస్తే ఆందోళనలు తప్పవు: కౌశిక్‌రెడ్డి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి

హుజూరాబాద్‌టౌన్, ఫిబ్రవరి5: నియోజకవర్గంలోని దళితబంధు పథకం లబ్ధిదారులకు పెండింగ్‌లో ఉన్న రెండో విడుత డబ్బులు వెంటనే విడుదల చేయాలని హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రెండో విడుత దళిత బంధు డబ్బులు రాకపోవడంతో ఇటీవల వీణవంక, జమ్మికుంటకు చెందిన గాజుల అమల, శ్రీనివాస్ మనస్తాపంతో ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా, సోమవారం వారికి హైదరాబాద్‌లోని తన నివాసంలో ఎమ్మెల్యే సానుభూతిని ప్రకటించారు. ప్రభుత్వం దళితబంధు అమలులో జాప్యం చేస్తే హుజూరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని దళిత కుటుంబాలతో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. లబ్ధిదారులు ఎవరూ అధైర్యపడొద్దని, అందరికీ తాను అండగా ఉండి రెండో విడుత డబ్బులు ఇప్పించేందుకు కృషి చేస్తానని కౌశిక్‌రెడ్డి భరోసా ఇచ్చారు.

నేడు బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం

చిగురుమామిడి, ఫిబ్రవరి 5: మండల కేంద్రంలో మంగళవారం బీఆర్ఎస్ మండల ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు పార్టీ మండలాధ్యక్షుడు మామిడి అంజయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి బీఆర్ఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్ హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని కోరారు.

క్రిప్టో కరెన్సీలో పెట్టుబడుల పేరిట టోకరా

వీణవంక, ఫిబ్రవరి 5: సైబర్ నేరగాళ్లు రెచ్చిపోతున్నారు. అమాయక ప్రజలే లక్ష్యంగా రోజుకో తీరుగ ఫ్రాడ్ చేస్తూ సొమ్ముచేసుకుంటున్నారు. ఇటీవల ఐలాబాద్‌కు చెందిన ఓ యువకుడి నుంచి బిట్ కాయిన్స్‌లో పెట్టుబడి పేరిట లక్షలు దండుకున్న ఘటన మరువక ముందే తాజా ఘన్ముక్ల గ్రామానికి చెందిన యువకుడు మోసపోయాడు. ఈ మేరకు హుజూరాబాద్ ఏసీపీ జీవన్‌రెడ్డి విలేకరుల సమావేశాన్ని నిర్వహించి, వివరాలు వెల్లడించారు. ఘన్ముక్ల గ్రామానికి చెందిన యువకుడు గత నెల 6న ఆన్‌లైన్‌లో జాబ్ సెర్చింగ్ చేయగా, ఇదే అదనుగా భావించిన సైబర్ నేరగాళ్లు సరికొత్త ఎత్తువేశారన్నారు. మార్కెటింగ్‌లో అవకాశాలు ఉన్నాయని, కొంత డబ్బు పెట్టుబడి పెడితే లాభాలు వస్తాయని సదరు యువకుడికి మెస్సేజ్ చేశారన్నారు. క్రిప్టో కరెన్సీపై డబ్బులు పెట్టుబడి పెట్టాలని లాభాలు వస్తాయని తెలుపగా, దశల వారీగా రూ.1,07,000 లక్షలు పెట్టుబడి పెట్టినట్లు వివరించారు. అయితే వారి వద్ద నుంచి ఎలాంటి సమాధానం రాకపోవడంతో మోసపోయానని గుర్తించిన బాధితుడు సోమవారం ఠాణాకు వచ్చి ఫిర్యాదుచేసినట్లు తెలిపారు. గత జనవరి 27న ఇలాగే ఐలాబాద్‌కు చెందిన యువకుడు వాట్సప్‌లో వచ్చిన లింక్ ఓపెన్ చేసి మోసపోయాడన్నారు. అపరిచితుల మెస్సేజ్‌లు ఓపెన్ చేయొద్దని, కాల్స్‌కు స్పందించవద్దని సూచించారు. కార్యక్రమంలో ఎస్ఐ వంశీకృష్ణ, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

సమస్యల సాధనకు కృషి

- ఆటో కార్మిక నాయకులకు మాజీ ఎంపీ వినోద్ కుమార్ భరోసా

వినోద్‌కుమార్‌కు సమస్యలు విన్నవిస్తున్న ఆటో కార్మికులు

కార్పొరేషన్, ఫిబ్రవరి 5 : ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి ఆటో కార్మికుల సమస్యల సాధన కోసం కృషి చేస్తామని మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ ఆటో కార్మిక నాయకులకు భరోసానిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ కల్పించిన తర్వాత ఆటోల్లో ఎవరూ ఎక్కక పోవడంతో మా బతుకులు ఆగం అవుతున్నాయని కరీంనగర్ జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన ఆటో యూనియన్ నాయకులు సోమవారం సాయంత్రం కరీంనగర్ క్యాంపు కార్యాలయంలో బోయినపల్లి వినోద్‌కుమార్‌ను కలిసి తమ బాధలు విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ నాయకులు మాట్లాడుతూ ఉచిత బస్సు ప్రయాణం కారణంగా గిరాకీ తగ్గడంతో కుటుంబాలను పోషించుకోలేక, ఈఎంఐలు, పిల్లల ఫీజులు కట్టలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా 17 మంది ఆటో కార్మికులు ఆత్మహత్య చేసుకున్నారని, తమకు ఎలాంటి ఆధారం లేదని, తమ సమస్యలపై ప్రభుత్వానికి విన్నవించి, బతుకులను నిలబెట్టాలని మొరపెట్టుకున్నారు. ఈ సందర్భంగా కరీంనగర్ మాజీ ఎంపీ వినోద్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి ఆటో కార్మికులకు నెలకు రూ.15 వేల భృతి ప్రభుత్వం ఇవ్వాలని, ప్రత్యేకంగా మహిళలకు బస్సులతో పాటు ఆటోల్లో ఎక్కే విధంగా ఆటో కార్డు ఇవ్వాలని డిమాండ్ చేస్తామన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి రూప్‌సింగ్, ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షుడు బొమ్మిడి శ్రీనివాస్‌రెడ్డి, కరీంనగర్ పట్టణాధ్యక్షుడు మద్దెల రాజేందర్, ప్రధాన కార్యదర్శి బండారి సంపత్, ఉపాధ్యక్షుడు నర్సింహా నాయక్, కుమార్, పురుషోత్తమాచారి, మహేందర్, ప్రభాకర్, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

'ప్రజావాణి' సమస్యలు పరిష్కరించాల్సిందే

కలెక్టరేట్, ఫిబ్రవరి 5: 'ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న 'ప్రజావాణి'కి వచ్చే బాధితుల సమస్యలు తెలుసుకోవాల్సిందే. వాటిని సత్వరం పరిష్కరించాల్సిందే' అంటూ కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో 256 మంది నుంచి అర్జీలు స్వీకరించారు.

ఉత్తమ ఫలితాలను సాధించాలి

కమాన్‌చౌరస్తా, ఫిబ్రవరి 5: పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ఫలితాలను సాధించాలని కలెక్టర్ పమేలా సత్పతి విద్యార్థులకు సూచించారు. జిల్లాలోని సప్తగిరికాలనీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కోతిరాంపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను సోమవారం పరిశీలించారు. అనంతరం మధ్యాహ్న భోజనం డైనింగ్‌హాల్‌ను పరిశీలించి ప్రతిరోజూ శుభ్రంగా ఉండేలా చూడాలని చెప్పారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రపుల్ దేశాయ్, డీఈవో జనార్దన్, సెక్టోరియల్ అధికారి అశోక్‌రెడ్డి ఉన్నారు.

7 నుంచి ప్రత్యేక 'పారిశుధ్యం'

కరీంనగర్, ఫిబ్రవరి 5 (నమస్తే తెలంగాణ): గ్రామాల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ మేరకు జిల్లాలో ఈనెల 7 నుంచి 14 వరకు వారం పాటు కార్యక్రమాన్ని నిర్వహించాలని కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. అనంతరం ఈ నెల 15న ప్రత్యేక గ్రామ సభలు ఏర్పాటు చేసి మద్యం, మాదక ద్రవాలు, గుట్కా వినియోగంతో కలిగే అనర్థాలపై అవగాహన కల్పించాలన్నారు. జిల్లా స్థాయిలో ఫొటో ఎగ్జిబిషన్ నిర్వహిస్తామని, అందులో ఉత్తమ ప్రతిభ చూపిన జీపీ సిబ్బందిని సన్మానిస్తామన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

తిమ్మాపూర్ రూరల్, ఫిబ్రవరి 5 : పోలంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థిని బైకాని వైష్ణవి తెలంగాణ సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి ప్రతిభాపాటవ పోటీలకు ఎంపికైంది. ఈ సందర్భంగా సోమవారం వైష్ణవిని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, ఎంపీటీసీ రమేశ్, ఉపాధ్యాయులు తదితరులు అభినందించారు.

వంద పడకల దవాఖాన నిర్మాణానికి భూమిపూజ

చొప్పదండి, ఫిబ్రవరి 5: నియోజకవర్గ కేంద్రంలో నేషనల్ హెల్త్ మిషన్ ద్వారా రూ. 37.50 లక్షలతో చేపట్టిన వంద పడకల దవాఖాన భవన నిర్మాణానికి సోమవారం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, వంద పడకల దవాఖాన నిర్మాణం వల్ల చొప్పదండితో పాటు పక్కనున్న మండలాల ప్రజలకు కూడా ప్రభుత్వ వైద్యం చేరువవుతుందని తెలిపారు. పనులను వెంటనే ప్రారంభించి, త్వరగా అందుబాటులోకి తీసుకొస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ నీరజాభూమారెడ్డి, జిల్లా దవాఖాన సమన్వయ అధికారి కృష్ణప్రసాద్, ఈఈ రవీందర్, ఎంపీపీ రవీందర్, జడ్పీటీసీ సౌజన్య, వైస్ చైర్పర్సన్ విజయలక్ష్మి పాల్గొన్నారు.

శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, నాయకులు

కరీంనగర్‌లో సూపర్ స్పెషాలిటీ సౌకర్యాలు

- ఆరోగ్యశ్రీ పేషెంట్లకు అన్ని రకాల వైద్యం
- డీఎంహెచ్‌వో డాక్టర్ లలితాదేవి

నీటీ స్కాన్‌ను ప్రారంభిస్తున్న డీఎంహెచ్‌వో లలితాదేవి

విద్యానగర్, ఫిబ్రవరి 5: కరీంనగర్ జిల్లా కేంద్రం వైద్య రంగంలో హైదరాబాద్‌కు దీటుగా అభివృద్ధి చెందిందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ లలితాదేవి అన్నారు. సోమవారం మెడికవర్ దవాఖానలో నూతనంగా ఏర్పాటు చేసిన అత్యాధునిక సీటీ స్కాన్ మిషన్‌ను ఆమె ప్రారంభించి మాట్లాడారు. మెట్రో నగరాల దవాఖానలకు దీటుగా మెడికవర్‌లో ఫుల్ టైం పనిచేసే అన్ని స్పెషాలిటీల వైద్యులు, గుండెకు సంబంధించి 24 గంటల సేవలు, అన్ని రకాల మిషనరీలు, సౌకర్యాలు ఉన్నాయన్నారు. సూపర్ స్పెషాలిటీ దవాఖానగా రెకమండ్ చేసే స్థాయి జిల్లా కేంద్రంలోని హాస్పిటల్ కలిగి ఉండడం గొప్ప విషయమన్నారు. ప్రభుత్వం నిరుపేదల కోసం తీసుకువచ్చిన ఆరోగ్యశ్రీ పథకంలో భాగంగా రోగులకు అన్ని రకాల మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. కార్యక్రమంలో మెడికవర్ దవాఖాన సెంటర్ హెడ్ గుర్రం కిరణ్, వైద్యులు వినయ్, కిరణ్‌కుమార్, సదాశివ్, తమగొండ, అన్వేశ్, రాంచంద్రం, తాహ, రవి మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పూలే విగ్రహ ఏర్పాటుపై నేడు రౌండ్‌టేబుల్ సమావేశం

కరీంనగర్ రూరల్: ఫిబ్రవరి 5: తెలంగాణ అసెంబ్లీ ప్రాంగణంలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నామని జిల్లా యునైటెడ్ ఫ్రంట్ అధ్యక్షుడు వరాల శ్రీనివాస్ తెలిపారు. కరీంనగర్ ప్రతిమ మల్టీప్లెక్స్‌లో జరిగే రౌండ్ టేబుల్ సమావేశానికి భారత జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ముఖ్య అతిథిగా హాజరు కానున్నారన్నారు. బీసీ కుల సంఘాల నాయకులు, ఉద్యోగ సంఘాల నాయకులు హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలన్నారు. కాగా జిల్లా యునైటెడ్ ఫ్రంట్ అధ్యక్షుడిగా వరాల శ్రీనివాస్‌ను నియమిస్తూ భారత జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సోమవారం ఉత్తర్వులిచ్చారు.

ఆర్యవైశ్య మహాసభ నూతన కార్యవర్గం ఎన్నిక

గంగాధర, ఫిబ్రవరి 5 : ఆర్యవైశ్య మహాసభ మండల నూతన కార్యవర్గాన్ని సోమవారం మధురానగర్‌లో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నలుమాచు హరికిషన్, ఉపాధ్యక్షుడిగా రేగూరి కరుణాకర్, ప్రధానకార్యదర్శిగా తమ్మిశెట్టి శ్రీనివాస్, కోశాధికారిగా విశ్వనాథం రమేశ్, వైశ్య సేవాదళ్ అధ్యక్షుడిగా దొంతుల వేణుగోపాల్, గౌరవాధ్యక్షులుగా విశ్వనాథం రాములు, పడకంటి శ్రీనివాస్, కమటాల రమేశ్, ఉపాధ్యక్షులుగా కొడిత్యాల నాగభూషణం, జిల్లా హరికిషన్, సామా అశోక్, రేగూరి కరుణాకర్, రాష్ట్ర కౌన్సిలర్ సభ్యుడిగా విశ్వనాథం నాగరాజు, జిల్లా కౌన్సిల్ సభ్యులుగా గుండా ప్రసాద్, చిలివేణి మనోహర్, బిక్కుమల్ల నాగరాజు, దొంతుల రవీందర్, శివనాత్రి నరేందర్, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా బొడ్ల లక్ష్మీకాంతం, బొల్లం ఆంజనేయులు, బొడ్ల మునీందర్, గుండా రమేశ్, విశ్వనాథం శ్రీనివాస్, శివనాత్రి మురళి, కొత్త మహేశ్, సహాయ కార్యదర్శులుగా నార్ల శ్యామ్, మంచాల శ్రీనివాస్, బొడ్ల ప్రవీణ్, పెద్ది మల్లేశం, చిదుర మహేశ్, చొక్కారపు వెంకటేశ్వర్లు, తమ్మిశెట్టి పాపయ్య, విశ్వనాథం మహేశ్, బొడ్ల శ్రీనివాస్, చిలివేణి సతీశ్, చీఫ్ అడ్వైజర్ పుల్లూరి రవీందర్‌ను ఎన్నుకున్నారు.

బాధిత కుటుంబానికి సాయం

జమ్మికుంట, ఫిబ్రవరి 5: మున్సిపల్ పరిధిలోని ఆబాది జమ్మికుంటకు చెందిన మాగంటి శ్రీనివాస్(ఆర్ఎంపీ)ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా, సోమవారం జమ్మికుంట గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం మండలాధ్యక్షుడు పైడిపెల్లి భీమన్న, సంఘం సభ్యులు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. రూ.10వేల ఆర్థిక సాయాన్ని అందించారు.

దళితబంధును విడుదల చేయాలి

హుజూరాబాద్‌టౌన్, ఫిబ్రవరి 5: దళిత బంధు పథకం రెండో విడుత డబ్బులు రాకపోవడంతో నియోజకవర్గంలో ఇద్దరు లబ్ధిదారులు ఆత్మహత్యాయత్నం చేయడం చాలా బాధాకరమని, ఈ ఘటనకు కాంగ్రెస్ బాధ్యత వహించాలని బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి తూర్పాటి రాజు పేర్కొన్నారు. సోమవారం పట్టణంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఎలాంటి షరతులు లేకుండా దళిత బంధు లబ్ధిదారులకు రెండో విడుత డబ్బులను విడుదల చేయాలని కోరారు.

జాతర పోస్టర్ ఆవిష్కరణ

శంకరపట్నం, ఫిబ్రవరి 5: కేశవపట్నం సమ్మక్క-సారలమ్మ జాతర వాల్ పోస్టర్‌ను ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తిమ్మాపూర్ క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో జాతర ఈవో మారుతీరావు, చైర్మన్ గుర్రం స్వామిగౌడ్, ధర్మకర్తలు గుర్రం వెంకటేశం, గుర్రం బుచ్చయ్య, గుర్రం శ్రీనివాస్, గుర్రం శ్రీనివాస్ (బొబ్బల), బొజ్జ రవి, మేకల కుమార్, బొంగోని తిరుపతి గౌడ్, పూజారి తిరుపతి పాల్గొన్నారు.

పరీక్షలంటే భయం వీడాలి

సైదాపూర్, ఫిబ్రవరి5: పదో తరగతి విద్యార్థులు పరీక్షలంటే భయం వీడాలని.. పట్టుదలతో ప్రణాళికా బద్ధంగా చదివితే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు రామస్వామి తెలిపారు. సోమవారం గొడిశాల పాఠశాలలో గొడిశాల, అమ్మనగుర్తి, రాయికల్, బొమ్మకల్ విద్యార్థులకు, వెన్కేపల్లి పాఠశాలలో వెన్నంపల్లి, ఆకునూర్, పెర్కపల్లి విద్యార్థులకు ప్రేరణ తరగతులు నిర్వహించారు.

'మడిపల్లి'లో డ్రోన్ యంత్రం

జమ్మికుంట, ఫిబ్రవరి 5: మడిపల్లి రైతు వేదిక వద్ద సోమవారం ఏడీఏ సునీత రైతు సేవా కేంద్రానికి సంబంధించిన డ్రోన్ యంత్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ, ఇఫ్‌కో సంస్థ జిల్లాలో మొదటి సారిగా డ్రోన్ యంత్రాన్ని రైతులకు అందుబాటులోకి తెచ్చిందని, పురుగు మందులు పిచికారీ చేసేందుకు దానిని వినియోగించుకోవాలని సూచించారు. ఏవో గోవర్ధన్‌రెడ్డి డ్రోన్ పనితీరును వివరించారు.

'విచారణ జరిపించాలి'

కమాన్‌చౌరస్తా, ఫిబ్రవరి 5 : శాతవాహన యూనివర్సిటీలో జరుగుతున్న అవినీతి, అక్రమాలపై విచారణ జరిపించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి రామారావు వెంకటేశ్, రమేశ్ కోరారు. కొందరు అధికారులు యూనివర్సిటీలో ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. సోమవారం యూనివర్సిటీ ఎదుట ధర్నా నిర్వహించారు.

వసతి గృహాల్లో భద్రత కల్పించాలి

హుజూరాబాద్‌టౌన్, ఫిబ్రవరి 5: విద్యార్థుల వసతి గృహాల్లో గట్టి భద్రత కల్పించాలని ఏబీవీపీ హుజూరాబాద్ పట్టణ కార్యదర్శి గోస్కుల అజయ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇటీవల భువనగిరిలో మృతి చెందిన విద్యార్థులకు సోమవారం పట్టణంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో నివాళులర్పించారు.

సమస్త తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★ త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-319429-All

CHANGE OF NAME
I, DAMARAPALLI MOGILI S/o DANEPALLI RAJAMALLU, R/o: Plot No: 344, Indiramma P.K. Ramaiah colony, NTPC, Ramagundam mandal, Peddapalli dist. TS, have changed my name as DANEPALLI MOGILI S/o. DANEPALLI RAJAMALLU for all purpose.

CHANGE OF NAME
★ Suthari Sampath Kumar, S/o. Mallaiah, H.No. 1-65, Thangallapally Vill & mdl, Rajanna Sircilla Dist. my Name was changed as SUTHARI SAMPATH KUMAR REDDY.
NTK-000

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
నమస్తే తెలంగాణ
4 లైన్లకు 200/-
50/- అదనపు లైన్
3+1 ఫ్రీ
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం

కార్పొరేషన్, ఫిబ్రవరి 5: తెలంగాణ తొలి సీఎం కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా సోమవారం తెలంగాణ చౌక్‌లో బీఆర్ఎస్‌వీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రేవంత్‌రెడ్డి బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణను సాధించిన నాయకుడిపై ఇలాంటి వ్యాఖ్యలు సరికాదన్నారు. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పి ప్రజల్ని తప్పుదారి పట్టించి అధికారంలోకి వచ్చారని విమర్శించారు. క్షమాపణ చెప్పకుంటే ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ ఏనుగు రవీందర్‌రెడ్డి, బీఆర్ఎస్‌వీ నాయకులు నాగరాజు, తిరుపతినాయక్, తిరుపతి, మధుసూదన్, వేణుయాదవ్, ప్రదీప్, రాజూనాయక్, రమేశ్, విజేందర్, అనిల్, ప్రశాంత్, సాయికృష్ణ, మల్లికార్జున్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

'సీఎం.. డౌన్ డౌన్'

తిమ్మాపూర్, ఫిబ్రవరి5: సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలకు నిరసనగా సోమవారం కరీంనగర్-వరంగల్ రహదారిపై అల్గునూర్ వద్ద సీఎం దిష్టిబొమ్మను మానకొండూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ శ్రేణులు దహనం చేశాయి. కేసీఆర్‌ను విమర్శించే స్థాయి రేవంత్‌రెడ్డికి లేదని స్పష్టం చేశారు. సీఎం డౌన్‌డౌన్ అంటూ నినాదాలు చేశారు.

కరీంనగర్, అల్గునూర్‌లో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్‌వీ, బీఆర్ఎస్ నాయకులు

ఆర్టీసీ కార్మికులను ఆదుకోవాలి

తెలంగాణ చౌక్, ఫిబ్రవరి 5: ఆర్టీసీ కార్మికుల వేతనాలను సవరించి, వివిధ రకాల బకాయిలను వెంటనే చెల్లించాలని టీఎస్ ఆర్టీసీ నేషనల్ మజ్దూర్ యూనియన్ రీజినల్ కార్యదర్శి జక్కం పుల్లయ్య సోమవారం ఒక ప్రకటనలో సీఎం రేవంత్‌రెడ్డిని కోరారు. వేతనాల సవరణ కోసం కార్మికుల 83 నెలలుగా ఎదురుచూస్తున్నారని తెలిపారు.

కులగణన నిర్ణయంపై హర్షం

తెలంగాణచౌక్, ఫిబ్రవరి 5: రాష్ట్రంలో వెనుబడిన తరగతుల కులగణన చేపట్టాలని మంత్రి వర్గం తీసుకున్న నిర్ణయం హర్షణీయమని సామాజిక కార్యకర్త, జాతీయ యువజన సంఘం అవార్డు గ్రహీత బీసీ నాయకుడు కిరణ్‌కుమార్ సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు. స్వాతంత్రం వచ్చినాటి నుంచి ఇప్పటివరకు కులగణన జరుగలేదన్నారు.

కొనసాగుతున్న స్పెషల్ డ్రైవ్‌లు

రాంనగర్, ఫిబ్రవరి 5 : కరీంనగర్ కమిషనరేట్ వ్యాప్తంగా ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, ప్రజల భద్రతా దృష్ట్యా తీసుకునే చర్యల్లో భాగంగా ట్రాఫిక్ పోలీసులు వరుస స్పెషల్ డ్రైవ్‌లు, వాహన తనిఖీలు నిర్వహిస్తున్నారు. ట్రాఫిక్ ఏసీపీ సర్వర్ ఆధ్వర్యంలో సోమవారం కమిషనరేట్ ట్రాఫిక్ పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. 50 వాహనాలకు కిటికీ అద్దాలపై బ్లాక్ ఫిల్మ్ కవర్ తొలిగించారు.

అనాథ పిల్లల వివరాల సేకరణ

రామడుగు(చొప్పదండి) ఫిబ్రవరి 5: రామడుగు మండలం వెంకట్రావుపల్లికి చెందిన దైవాల పావనీపరశురాం దంపతుల మృతితో వారి పిల్లలు అక్షర, కృషిత అనాథలయ్యారు. ఈ క్రమంలో సోమవారం కరీంనగర్ జిల్లా బాలల పరిరక్షణ అధికారి కవితాదేవి వారి ఇంటిని సందర్శించి, వివరాలు సేకరించారు. చిన్నారులను కరీంనగర్ బాలల పరిరక్షణ కార్యాలయం తరపున ఆదుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, కుల సంఘ నాయకులు పాల్గొన్నారు. కాగా చిన్నారులకు రుద్రారం, రంగసాయిపల్లి గ్రామస్తులు సోమవారం రూ.47 వేలు ఆర్థిక సాయం అందజేశారు. చిన్నారులకు ఆర్థిక సాయం చేసే వారు సెల్ నంబర్ 88492 62491కు ఫోన్ పే, గూగుల్ పే ద్వారా పంపించాలని వారు కోరారు.

వరి పంటల పరిశీలన

సైదాపూర్, ఫిబ్రవరి 5: ఆకునూర్‌తో పాటు ఆకునూర్ క్లస్టర్ పరిధిలోని వరి పంట పొలాలను సోమవారం జమ్మికుంట కేవీకే కీటక శాస్త్రవేత్త శ్రీనివాస్, ఏఈవో వంశీ పరిశీలించారు. రైతులకు పలు సూచనలు చేశారు.

స్నేహితుడి కుటుంబానికి అండ

వీణవంక, ఫిబ్రవరి 5: మండల కేంద్రానికి చెందిన గెల్లు అశోక్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, బాధిత కుటుంబానికి అతడి స్నేహితులు (వీణవంక ప్రభుత్వ ఉన్నత పాఠశాల 2000-01 బ్యాచ్ పదో తరగతి క్లాస్‌మేట్స్) అండగా నిలిచారు. అందరూ కలిసి రూ.35 వేలు డిపాజిట్ చేసి, బాండ్ పేపర్‌ను కుటుంబ సభ్యులకు అందజేశారు. అనంతరం రెడ్డిపల్లికి చెందిన స్నేహితుడు రాజేశ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా, అతడిని పరామర్శించి, భరోసా కల్పించారు.

జమ్మికుంట: ఆర్పీలతో కలిసి ప్రతిజ్ఞ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్‌రావు

ఓటర్ అవగాహన కార్యక్రమం

జమ్మికుంట, ఫిబ్రవరి 5: మున్సిపల్ పరిధిలోని 21వ వార్డులో సోమవారం ఆర్పీ షహీన్ ఆధ్వర్యంలో ఓటరు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా, ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపెల్లి రాజేశ్వర్‌రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వార్డులోని ఓటర్లంతా తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేలా చైతన్యం కలిగించాలని సూచించారు. అనంతరం మెప్మా సంఘాలనుద్దేశించి మాట్లాడుతూ.. సంఘాలను బలోపేతం చేసుకోవాలని, ఆర్థికంగా ఎదగాలని పిలుపునిచ్చారు. అనంతరం ఓటర్ ప్రతిజ్ఞ చేశారు. ఇక్కడ చైర్మన్‌తో పాటు వార్డు ఆఫీసర్ స్వాతి, అంగన్‌వాడీ టీచర్ కవిత, పలువురు ఆర్పీలు, బీఎల్వోలు, మహిళా సంఘాల సభ్యులున్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ పావని

సమస్యలు లేకుండా చూడాలి

ఇల్లందకుంట, ఫిబ్రవరి 5: గ్రామాల్లో మౌలిక వసతులకు సంబంధించి ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూడాలని ఎంపీపీ పావని ప్రత్యేకాధికారులకు సూచించారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ముందుగా అధికారులు ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. ప్రజాప్రతినిధులు పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం ఎంపీపీ